**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.పి.నవీన్ రావు**

**రిట్ పిటిషన్ నెంబరు.21306/2018**

**ఉత్తర్వు:**

పిటిషనరు యొక్క కోవిదులైన న్యాయవాది, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ ఆథారిటీ (హెచ్ ఎండిఏ) యొక్క కోవిదులైన న్యాయవాది మరియు ఏసిబి యొక్క కోవిదులైన న్యాయవాదుల వాదనలు వినినాము.

2. రిట్ పిటిషన్ను బలపరుస్తూ దాఖలు చేసిన ప్రమాణ పత్రములో పేర్కొన్న అంశముల నుండి క్రింది వాస్తవములు వెలువడెనుతేది.02-07-2008న పిటిషనరు సహాయ ప్రణాళికా అధికారి(అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్) గా పదోన్నతి పొందినాడు.తేది.23-10-2009న ప్రణాళికా అధికారి పదవికి బాధ్యత వహిస్తూ, ఇప్పటి వరకు ఈ బాధ్యతలు కొనసాగిస్తున్నారు. తాను సహాయ ప్రణాళికాధికారిగా అందరి కన్నా సీనియరునని మరియు ప్రణాళి కాధికారిగా అర్హుడునని మరియు తగినవాడినని పిటిషనరు హక్కు కోరుచున్నాడు.పిటిషనరు ప్రకారం హెచ్ఎండిఏ, సలహా సంఘము, తేది.18-02-2015 నిర్వహించిన సమావేశంలో, ప్రణాళికాధికారిగా పదోన్నతి పరిశీలన కొరకు అతని పేరును సిఫార్సు చేసినట్లు మరియు తేది.22-02-2015 లేఖ ద్వారా, ప్రభుత్వానికి పంపినారు.అతనికి పదోన్నతి అనుమతించబడలేదు, కానీ, అతని కన్నా జూనియర్లు తేది.23-02-2018న పదోన్నతి పొందినారు.పిటిషనర్ ప్రకారం, ఏసిబి సిటీ రేంజి-2, హైదరాబాద్, పి.ఎస్.లో తేది.23-02-2015లో ఎఫ్.ఐ.ఆర్.2/2015 ద్వారా నేరము నమోదు చేయబడినదను

కారణము వలన పదోన్నతి కొరకు అతనిని ఉపేక్షించినారు. పిటిషనరు యొక్క పదోన్నతి ఇచ్చుట కొరకు అనేక నివేదనలు పై చర్యలు తీసుకొనబడలేదు.

3. పిటిషనరు యొక్క కోవిదులైన న్యాయవాది ప్రకారం, తెలిసిన ఆదాయ వనరులకు మించి ఆస్తులు కల్గియున్నట్లుగా తప్పుడు ఆరోపణపై నేరము నమోదు చేయబడినది.పిటిషనరుపై నమోదు చేయబడిన నేరముపై ఎటువంటి పురోగతిలేదు. ఇంతవరకు, ఎసిబి తన దర్యాప్తును ముగించలేదు.కోవిదులైన న్యాయవాది ప్రకారం కేలవం నేరము నమోదైనంత మాత్రాన, పదోన్నతి ఇవ్వకపోవుట మరియు అతని జూనియర్లకు పదోన్నతి కల్పించుటకు ఒక కారణము కాజాలదునేర పూర్వక కేసులో ఆరోపణ– పత్రము దాఖలైతే ఒక ఉద్యోగికి పదోన్నతి తిరస్కరించవచ్చును, కానీ ఇంత వరకు తుది నివేదిక దాఖలు కాలేదు మరియు అందువలన పదోన్నతి తిరస్కరించబడజాలదు. పదోన్నతి కొరకు పిటిషనర్ను పరిశీలన తేది నాటికి ఎట్టి నేరము నమోదు కాలేదనియు మరియు తర్వాత కాలంలో నేరము నమోదైనదను కేవలము కారణముపై పదోన్నతి తిరస్కరించబడజాలదని, ఆయన ఇంకా సమర్పించారు .

4. కోవిదులైన హెచ్ఎండీఏ న్యాయవాది ప్రకారం ప్రణాళికాధికారి ఉద్యోగమునకు ప్రభుత్వము నియమకాధికారి. తేది.18-02-2015న నిర్వహించిన తన సలహా సంఘము పిటిషనరు పదోన్నతి కొరకు పరిశీలించినది, తేది.25-02-2015 న లేఖ ద్వారా తన సిపార్సును ప్రభుత్వమునకు సమర్పించెను.ఏది ఏమైనా, నేర నమోదు మరియు అదుపులోనికి తీసుకొనబడుట తేది.07-03-2015 ఉత్తర్వు ద్వారా

పిటిషనరును నిర్బంధించుట వలన, తేది.25-02-2015 నుండి గత కాలపు వర్తింపుతో అతను సస్పెన్షనులో పెట్టబడినాడు.సస్పెన్షన్ పున:సమీక్ష తదుపరి, ప్రభుత్వము తేది.30-04-2016 సస్పెన్షను ఉపసంహరించుకొనుచూ ఉత్తర్వు జారీ చేసినది. హెచ్ఎండీఏ ప్రమాణ పత్రములో జూనియర్లకు తేది.23-02-2018న ఇవ్వబడిన పదోన్నతిని నిరాకరించలేదు.వాంగ్మూలము ఇచ్చినవారు, క్రమ శిక్షణా చర్యలు పెండింగులో ఉన్న దృష్ట్యా శ్రీ టి.సత్యా నారాయణ మూర్తి కేసు నిలుపుదల చేయబడినట్లుగా కూడా పేర్కొనెను. అతను డబ్ల్యు.పి. నెంబరు.38396/2017 దాఖలు చేసెను మరియు ఆయనను పదోన్నతి కొరకు పరిశీలించవల్సిందిగా హైకోర్టు ఆదేశించెను. ప్రభుత్వము అతనికి పదోన్నతి కల్పించినది.

5. ఎసిబి. యొక్క కోవిదులైన న్యాయవాది ప్రకారము, 1988, అవినీతి నిరోధక చట్టము 13(2)తో చదువబడు సెక్షన్లు 7 మరియు 13(1) (డి) క్రింది నేరములపై పిటిషనరుపై అభియోగము నడుపుటకు అనుమతి కోరుతూ తేది.06-01-2018 ప్రభుత్వమునకు సిఫార్సు చేయుచూ, ఎసిబి అంతిమ నివేదిక సమర్పించెను. మరియు ఈ దశలో అంశము ప్రభుత్వము వద్ద అపరిష్కృతముగా ఉన్నది.

6. ఈ వాదాంశములను బట్టి నేరము నమోదునకు కొద్ది రోజుల ముందు పిటిషనరును పదోన్నతికి, సలహా సంఘము తీర్మానించుట స్పష్టమౌతున్నది. ఎసిబి నేరము నమోదు చేసిన తదుపరి, 07-03-2015 పిటిషనరు సస్పెన్షన్లోఉంచబడి నాడు

మరియు30-04-2016న సస్పెన్షన్ రద్దు చేయబడినది.06-01-2018న ఎసిబి అంతిమ నివేదిక సమర్పించినది మరియు పిటిషనరుపై అభియోగము నడపుటకు ప్రభుత్వము అనుమతిని కోరినది మరియు అభియోగము నడుపుటకు ప్రభుత్వ నిర్ణయము పెండింగ్ లో ఉన్నది. సలహా కమిటీ సిఫారసుల ఆధారంగా ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకోలేదు, అయితే పిటిషనర్ జూనియర్లు 23-02-2018 న పదోన్నతి పొందినట్లు తెలుస్తుంది.

7. పైన గుర్తించిన వాస్తవములలో,అపరిష్కృతముగా ఉన్న నేరమును పట్టించుకొనకుండా, అభియోగము నడపుటకు అనుమతి దశలో విషయము పెండింగులో ఉండగా పదోన్నతి కోరుటకు పిటిషనరు అర్హుడేనా అనునది ముఖ్య విషయము.

8. క్రమశిక్షణా చర్యలు/నేరపూరిత **అభియోగములతో సూచన లేకుండా, పదోన్నతి కొరకు సామూహిక**[1] రిట్ పిటిషన్లలో అనేక పిటిషనర్లను పరిశీలనలోనికి ఎ.జలందర్ రెడ్డి మరియు స్టేట్ ఆఫ్ తెలంగాణా1 కేసులో ఈ కోర్టు పరిగణించింది.ఈ సామూహిక కేసులలో, క్రమశిక్షణా చర్యలు/నేరపూరిత అభియోగములు, అనేక దశలలో పెండింగులో ఉన్నవి అభియోగ పత్రము జారీ చేయబడినది కానీ క్రమ శిక్షణా చర్యలలో జాప్యత; నేరము నమోదైనది కానీ దర్యాప్తు పూర్తి కాలేదు/ ఆరోపణ పత్రము దాఖలు కాలేదు; దర్యాప్తు సంస్థచే అంతిమ నివేదిక దాఖలైనది కానీ అభియోగములు నడుపుటకు

[1] 2017(4) ALD 538

అనుమతి ఇవ్వబడలేదు; చర్యలు చేపట్టుటకు అనుమతికి బదులు క్రమశిక్షణా చర్యలు తీసుకొనుటకు నిర్ణయము తీసుకొనబడినది కానీ ఎటువంటి ఆరోపణ పత్రము అందచేయబడలేదు.

9. సామూహిక రిట్ పిటిషన్లలో,అందోళన చేయబడిన పదోన్నతి నిరాకరణలోని వివిధ ధృక్పధములకు సంబంధించి, క్రమ శిక్షణా చర్యలు / నేరములపై చర్యలు ఉండగా పదోన్నతి కొరకు హక్కు కోరుటను వ్యవహరించుచూ సుప్రీం కోర్టు యొక్క గత కాలపు తీర్పులను, ఈ కోర్టు సమీక్ష నిర్వహించినది; తెలంగాణా రాష్ట్ర సబార్డినేట్ సర్వీస్ నిబంధనలు 1966లోని నిబంధనలు 5 మరియు 6 యొక్క మరియు తేది.25-05-1976 సాధారణ పరిపాలనా-(సర్వీసెస్ సి) శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.424 ద్వారా మరియు తేది.10-06-1999 నాటి, సాధారణ పరిపాలనా శాఖ (సర్.సి) యొక్క జి.ఓ.ఎం.ఎస్.నెంబరు.257లలో ప్రభుత్వము ప్రకటించిన విధానము పరిగణనలోనికి తీసుకున్నది.

10. జలెందర్ రెడ్డి **కేసులో** ఈ కోర్టు గుర్తించినట్లు, నిబంధనలు 5 మరియు 6, పదోన్నతులు మరియు పదోన్నతి కొరకు జాబితా తయారు చేయుట గురించి వ్యవహరించును.క్రమశిక్షణా చర్యలు అపరిష్కృతముగా ఉండగా ఒక వ్యక్తిని పదోన్నతి కొరకు పరిశీలించవచ్చునా అను దానిపై నిబంధనలు మౌనముగా ఉన్నవి.అందువలన ప్రభుత్వము ప్రకటించిన సిద్ధాంతము హక్కులతో సంబంధముండును.

11. జి.ఓ.ఎమ్.ఎస్.నెంబరు.424ప్రకారం,విచారణ/దర్యాప్తు/శోధనలు పెండింగ్ లో ఉండగా , మూడు తరగతుల అధికారుల పదోన్నతి కొరకు పరిగణించవచ్చును.ఆ మూడు తరగతులు ఈ క్రింది విధముగా:

i) అతని నైతికత లేక సామర్థ్యతపై ఎటువంటి ప్రభావము చూపని, నేరారోపణలు/ నిందారోపణల స్వభావములో, సాధారణ లోపాలకు చెందినట్లయితే, నిష్కలంక రికార్డు కల్గియున్న అధికారిపై, నిరూపితమైనప్పటికీ, అతనికి పదోన్నతి ఇచ్చుటలో ఆటంకముగా ఉండజాలదు.

ii) నేరారోపణలు/నిందారోపణలు, విచారణలు దర్యాప్తు, విచారణ లేక శోధనలకు సంబంధము లేకుండా, ఒక అధికారి యొక్క రికార్డు పదోన్నతి పొందలేనట్లుగా; మరియు

iii) నేరారోపణలకు సంబంధించి, అవి నిరూపించబడినట్లయితే,దర్యాప్తు, విచారణ లేక శోధనలకు, ఎదుర్కొనకుండునట్లయితే, ఒక ఆఫీసరు యొక్క రికార్డు, పదోన్నతి పొందియుండెడి వాడిగా ఉన్నట్లయితే, అతనిని తప్పించుటకు సరిపోవునదిగా ఉండును.

12. జి.ఓ.ఎమ్.ఎస్.నెంబరు.257/1999లో సవరించబడిన ఉత్తర్వులు జారీ చేయబడినవి.జి.ఓ.ఎమ్.ఎస్.నెంబరు.257ప్రకారం జి.ఓ.ఎమ్.ఎస్ నెంబరు.424లోని అంశము (iii) క్రింద వర్గీకరించబడిన అధికారుల ప్రత్యేక పదోన్నతుల కొరకు, మాత్రమే, శాఖపరమైన పదోన్నతి సంఘము లేక స్క్రీనింగ్ సంఘము ఏ సమావేశములో *తేది నుండి*

తొలిసారిగా వారి కేసులు పరిగణించుట మరియు విబేధించబడిన రెండు సంవత్సరములు పూర్తియైన తరువాత పరిగణించవలెను.

13. వేరు మాటలో, డి.పి.సి. మరియు క్రమశిక్షణ/ నేర చర్చలు ముగియక ముందు,(iii) తరగతి క్రిందకి *వచ్చు అధికారుల* అవసరము ఆధారముగా పదోన్నతుల కొరకు మొదటిసారిగా రెండు సంవత్సరములకు ముందు పరిశీలనకు వచ్చినప్పుడు మాత్రమే పరిగణించవచ్చును.తదుపరిగా,అతని పదోన్నతి కల్పించినచో, ప్రజాప్రయోజనము నష్టపోవుననునది అర్హత గల అధికారి సంతృప్తి చెందిన మీదట అటువంటి పరిశీలన ఉండవలెను.పిటిషనరు యొక్క హక్కు కోరుట అనునది తరగతి (iii)లోనికి వచ్చును.పైన గమనించినట్లుగా, రిట్ పిటిషన్ ను బలపర్చుటకు వేయబడిన ప్రమాణ పత్రములోని ప్రమాణములు నుండి, మొదటి సారి తేది.18-02-2015న పదోన్నతి పరిగణను కోరుతూ వచ్చెను.

14. డి.పి.సి. సిఫార్సు చేసినప్పటికీ,ప్రణాళికాధికారి ఉద్యోగ పదోన్నతి కొరకు పిటిషనరు కేసును, తరువాత కాలములో ఎసిబి నేరము నమోదు చేసినదను కేవలం కారణముపై పరిశీలించని ప్రతివాదుల చర్య, నిరంకుశము, చట్ట వ్యతిరేకము వివక్షతతో కూడినదిగా, మరియు భారత రాజ్యాంగములోని పరిశ్చేదములు 14 మరియు 16లకు భంగము వాటిల్ల చేయునని, ప్రకటించవలెనని పిటిషనరు కోరెను మరియు, ఎసిబి కేసును విడిచి పెట్టి డిసిపి/సలహా సంఘముల సిఫార్సు ప్రకారము ప్రణాళికాధికారిగా పదోన్నతి కల్పించవలెనని, ప్రతివాదులను ఆదేశించవాల్సిందిగా కోరుతూ ప్రార్థించెను.

15. జలెందర్ రెడ్డి కేసులో, ఈ కోర్టు **గుర్తించినట్లుగా, 10-06-1999** జి.ఓ.ఎమ్.ఎస్.నెంబరు.257లోని పేరాలు 5 మరియు 6 లకు సంబంధించి, క్రిమినల్ చర్యలలో నిందారోపణ పత్రము వేయనప్పటికీ, పిటిషనరు యొక్క పదోన్నతి కొరకు పరిశీలన తేది నుండి రెండు సంవత్సరములు గడిచి పోయినందు వలన, తేది.10-06-1999 జి.ఓ.నెం.257 ప్రకారముగా పిటిషనరు యొక్క పదోన్నతి కొరకు క్లెయిమ్ పరిగణించవల్సిన అగత్యమున్నది.

16. ఇంతవరకు, అభియోగములు నడుపుటకు అనుమతి ఇవ్వనట్లయితే, 10-06-1999 తేదీ పరిపాలన శాఖ (సర్వీసెస్.సి) జి.ఓ.ఎమ్.ఎస్.నెంబరు. 257 లోని పేరాలు 5 మరియు 6 ప్రకారముగా పదోన్నతి కొరకు పిటిషనరు యొక్క హక్కు కోరుటకు పరిశీలించవల్సిందిగా ప్రతివాదులను ఆదేశించుచూ, ఆ ప్రకారముగా రిట్ పిటిషన్ పరిష్కరించబడినది. పదోన్నతి కల్పించబడినట్లయితే అది తాత్కాలికముగా ఉండును.ఏది ఏమైనా, అతనికి విరుద్ధముగా పెండింగ్ లో ఉన్న నేరపూర్వక చర్యలలో, పిటిషనరు కనుక తను నిరపరాధిగా నిరూపించుకొనుటలో విజయవంతమైనట్లయితే, తన జూనియర్లు పదోన్నతి పొందిన తేది నుండి, తన పదోన్నతి కొరకు హెచ్.ఎమ్.డిపి సిఫార్సులు ఆధారముగా అన్ని ఉద్యోగ ప్రయోజనములు పొందుటకు అతను అర్హుడు.ఖర్చుల గూర్చి ఉత్తర్వులు లేవు.పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు మూసివేయబడినవి.

**న్యాయమూర్తి పి. నవీన్ రావు**

తేదీ: 31-07-2018